# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 29 సెప్టెంబర్ 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08


## విద్యార్థులు కొత్త ఆలోచనలపై దృష్టి పెట్టాలి

- పింగిలి కాలేజి ఫ్రెషర్స్ డే వేడుకల్లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 (నినాదం న్యూస్) :** విద్యార్థులు కొత్తదనంతో అలోచించి నూతన ఆవిష్కరనలపై దృష్టి పెట్టాలని హన్మకొండ వడ్డేపల్లి లోని పింగిలి జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన ఫ్రేషేర్స్ డే కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కొత్త విద్యార్థులకు ఆప్యాయంగా స్వాగతం పలకడమే ఈ పార్టీ ప్రధాన లక్ష్యమని, ఇలాంటి పార్టీలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపి వారి సృజనాత్మకతను పెంపొందిస్తాయని, మానవతంతో కూడిన ప్రవర్తనతో పాటు వినయ విధేయతలు, విశ్వాస పూర్ణమైన నడవడికను అలవరచుకోవాలని, ఉన్నత స్థాయిలో ఆలోచనలు ఉండాలని, ఎక్కడ ఉన్న తల్లి దండ్రులను గురువులను మరవరాదని అన్నారు.ఫ్రెషర్స్ డే అనేది జూనియర్లు తమలో దాగి ఉన్న ప్రతిభను ప్రదర్శించే వేదిక.ఈ ఫ్రెషర్ పార్టీ ద్వారా ప్రారంభ, ఇప్పటికే ఉన్న విద్యార్థుల ప్రతిభను అన్వేషిస్తాయి. సత్ప్రవర్తనతో తోటి విద్యార్థుల పట్ల స్నేహ భావంతో మెలుగుదాం. మన కళాశాల నిబంధనలను పాటిస్తూ, క్రమశిక్షణతో, ఉన్నతమయిన విద్యాబుద్దులు నేర్చుకోని మనమందరం జీవితంలో ఉన్నత శిఖరాలధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఏ నాగరాజు, డివిజన్ అద్యక్షులు తాళ్ళపల్లి స్లుధాకర్, ఏ పున్నం చందర్, తాళ్ళపల్లి మేరీ, మండల సమ్మయ్య, మొహమ్మద్ ముస్తాక్ నేహాల్, పింగిలి కళాశాల ఉపాద్యాయులు, కాలేజి విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలంలోని రుద్రారం ఎంపిపిఎస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారితో ఇంగ్లీష్ పాఠాలు చదివించి విద్యార్థుల ప్రతిభను అభినందించారు. విద్యార్థులు ఆంగ్ల పాఠాలు చక్కగా చదవడం పట్ల అభినందించారు. విద్యార్థులు. మంచిగా చదివి ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన చేయాలని తెలిపారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు చేపట్టిన మరమ్మతు పనులు, మంచినీటి సౌకర్యం, హ్యాండ్ వాష్, డిజిటల్ విద్యాబోధన వంటి అంశాలను ఆయన పరిశీలించారు. మధ్యాహ్న భోజన కార్మికులు నెల నెలా వేతనాలు చెల్లింపుతో పాటు, గ్యాస్ మంజూరు చేయాలని కోరగా తగు చర్యలు తీసుకుంటాని తెలిపారు. ఈ పర్యటనలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన వరంగల్ కుడా చైర్మన్



**వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 (నినాదం న్యూస్) :** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ పురుషుల అండర్ 19 వన్ డే ఇంటర్ డిస్ట్రిక్ట్ లీగ్ కమ్ నాకౌట్ టోర్నమెంట్ ను శనివారం గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ మొగిలిచర్ల గ్రౌండ్స్ లో ప్రారంభించిన వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి. ఈ సందర్బంగా కుడా చైర్మన్ మాట్లాడుతూ గెలుపు ఓటమిలతో సంబంధం లేకుండా స్నేహ పూర్వకంగా పోటీల్లో పాల్గొనాలని, క్రీడాకారులకు సూచిస్తూ ఎలాంటి సహాయం కావాలన్నా ముందుంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ క్రికెట్ జిల్లా కార్యదర్శి చాగంటి శ్రీనివాస్, మాజీ కార్యదర్శి మారినేని ఉదయ్ భాను రావు,ఉపాధ్యక్షులు ఖాజా జమీర్, సహాయ కార్యదర్శి బస్వరాజ్ ఉపేందర్, మాజీ సహాయ కార్యదర్శి బండారి ప్రభాకర్, కార్యవర్గ సభ్యులు మట్టెడ కుమార్,తోట రాము, సభ్యులు ఎం రామకృష్ణ, ఆర్ ఎల్ ప్రణయ్, కోచ్ గోవింద్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, సెప్టెంబర్28 (నినాదం న్యూస్):** మల్కాజ్గిరి నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో నివసించే ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. వెంకటాపురం డివిజన్ పరిధిలోని టెలికాం కాలని వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బోయిన్పల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నీ కలిసి కాలనీలో ఉన్న సమస్యలు పై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగాఅండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సి.సి.రోడ్డు, పార్క్ టూల్ రూము ఏర్పాటు చేయాలని కాలనీవాసులుఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని ను కోరారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే టెలికాం కాలనిలో పర్యటిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వనాథ్ , సందీప్, కొండల్ రెడ్డి రవి, నవనీత తధితరులున్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 (నినాదం న్యూస్) :** కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను శనివారం మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంట కండ్ల జగదీశ్ రెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు నిరుపేద ఆడపిల్లల తల్లిదండ్రులు ఇబ్బంది పడకూడదన్న లక్ష్యంతో కళ్యాణ లక్ష్మి పథకాలను అమలు చేశారని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని విస్మరిస్తున్నదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవ్ రావు ,మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ ,వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ ,కౌన్సిలర్ భాష నాయకులు బత్తుల జానీ ఇతరులు పాల్గొన్నారు.

## పాషా ఉన్నత స్థాయికి ఎదగాలి : ఎస్సై రతీస్



**ఆళ్లపల్లి సెప్టెంబర్ 28 (నినాదం న్యూస్) :** మండల పరిధిలోని జాకారం ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎంగా పనిచేస్తున్న మహమ్మద్ పాషా ఇటీవల హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ అమృతరావు ఎడ్యుకేషనల్ సొసైటీ, ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న విషయం తెలిసిందే. ఈ మేరకు శనివారం ఆళ్ళపల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్సై రతీస్, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో అవార్డు గ్రహీత పాషా ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సంధ్భంగా ఎస్సై రతీష్ మాట్లాడుతూ... తెలంగాణ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక మూడు రాష్ట్రాలకు చెందిన వెయ్యి మంది ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డు ఇస్తే ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి పాషా మాత్రమే ఎన్నిక కావడం సంతోషకరమని పేర్కొన్నారు. జాకారం పాఠశాలలో అంకిత భావంతో పనిచేస్తూ ఏజెన్సీలో గిరిజన ఆదివాసీ పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న పాషా లాంటి వారు నూటికో కోటికో ఒకళ్ళు వుంటారని, నైతిక విలువల్లో ఎవరెస్ట్ అంత గొప్ప వారని , అలాంటి పాషా ఆళ్ళపల్లి మండలంలో ఉండటం అభినందనీయమని అన్నారు . అయన చేస్తున్న ప్రకృతి , పర్యావరణ సేవలకు గాను ప్రపంచ పర్యావరణ సంస్థ వారు తెలంగాణ స్టేట్ గ్రీన్ రేంజర్ కో ఆర్డినేటర్ గా నియమించడం హర్షణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకట్ రెడ్డి, వెంకటేశ్వరరావు, క్రిష్ణమూర్తి, రాజేశ్వరరావు, చంద్రశేఖర్, శ్రీనివాస్, ఉపేందర్ పాల్గొన్నారు.

## సూర్య నారాయణుడి కిరణాలు
# స్వామి పాదాల చెంతకు



**అల్వాల్, సెప్టెంబర్ 28 (నినాదం న్యూస్)** : మల్కాజ్గిరిఆనంద్ బాగ్ ఎక్స్ రోడ్ లో గల దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలోని గర్భాలయంలో కొలువుదీరిన శ్రీవారిని శనివారం ఉదయం సూర్యనారాయణుడి కిరణాలు స్వామి పాదాలను సేవించాయి. అలంకారాలకు నియమంగా ప్రఖ్యాతిగాంచిన ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలో శనివారం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి తులసీదళాలతోమాలను వివిధ రకాల పుష్ప మాలలతో అద్భుత అలంకరణ గావించిన ఆలయ ప్రధాన అర్చకులు. శనివారం ఏకాదశి రెండు కలిసి రావడంతో ఆలయానికి ఉదయం నుండి రాత్రి వరకు భక్తులు పెద్ద ఎత్తున వచ్చి స్వామివారిని సేవించుకున్నారని ఆలయ కార్యనిర్వహణ అధికారి ఏబి రవీందర్ రెడ్డి తెలిపారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణ చార్యులు మాట్లాడుతూ ఉదయం సూర్యనారాయణడి కిరణాలు శ్రీవారి పాదాలను తాకుతూ సేవించుకోవడం చూసిన భక్తులు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ఏకాదశి, స్వామి వారి ప్రీతికరమైన శనివారం, తమిళలకు ప్రాధాన్య మైన పెరటాసి మాసం సందర్భంగా శ్రీవారికి విశేషాలంకరణ అద్భుత అలంకరణలో స్వామివారిని చూసిన సూర్యనారాయణుడికి శ్రీనివాసుడిని సేవించుకోవాలనిపించిందేమో స్వామివారి చరణాలను స్పృశించడని పేర్కొన్నారు.

## సభ్యత నమోదుకు విశేష ఆదరణ : మల్లారెడ్డి




**అల్వాల్, సెప్టెంబర్, 28 (నినాదం న్యూస్):** భారతీయ జనతా పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సభ్యత్వ నమోదుకు విశేషణ ఆదరణ లభిస్తుందని అర్బన్ జిల్లా ప్రెసిడెంట్ ఎస్ మల్లారెడ్డి అన్నారు. శనివారంఅల్వాల్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు పరుకుష మాధవ్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి ఆలయం ముందర నిర్వహించిన సభ్యత కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సభ్యత్వ కార్యక్రమం మరింత వేగవంతంగా చేయాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ప్రతి బూత్ లో 300 కు తగ్గకుండా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ గౌడ్, మాణిక్ రెడ్డి, కృష్ణారెడ్డి, లక్ష్మణ్, అరవింద్ రెడ్డి, శేఖర్, ఎంపీ సింగ్, శ్రీనివాస్, కే రవి, చంద్రమోహన్, నాగరాజ్, రామ్ సింగ్, నాగి, పాల్గొన్నారు.

## వార్డు ప్రజలు ఆందోళనకు గురి కావద్దు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 ( నినాదం న్యూస్) :** వార్డు ప్రజలు ఎవరు ఆందోళనకు గురి కావద్దని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎల్గూరి అలివేలు చంటిబాబు అన్నారు. మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం 22వ వార్డు మందుల వాడ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన హైడ్రా మెట్రో నగరాలలో చెరువు భూములను కబ్జా చేసిన బడా బాబుల, కబ్జాదారుల అక్రమ కట్టడాలను మాత్రమె కూల్చివేస్తున్నదని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా అడ్డగోలుగా అనుమతులు ఇవ్వడంతో వర్షం వచ్చినప్పుడు రోడ్లు కాలనీలు జలమయం అవుతుండడంతో ప్రజల నుండి అందిన ఫిర్యాదుల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను తీసుకువచ్చిందని గుర్తు చేశారు. .కొంతమంది నాయకులు కావాలనే ప్రజలను రెచ్చగొడుతున్నారని వారి మాటలను ఎవరు నమ్మవద్దని వివరించారు. వార్డు ప్రజల సమస్యను రాంరెడ్డి దామోదర్ రెడ్డి వద్దకు తీసుకు వెళ్లగా సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# క్రష్ సెంటర్ల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం

- **ఐసీడీఎస్ జాయింట్ డైరెక్టర్ అక్కేశ్వరరావు**





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లావ్యాప్తంగా 30 క్రష్ సెంటర్లను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ అక్కేశ్వరరావు తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలో క్రష్ సెంటర్ల ఏర్పాటు చేయడం, సౌకర్యాలు, వసతులు అనుకూలమైన పరిస్థితుల గురించి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌తో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో క్రష్ సెంటర్ల ఏర్పాటులో భాగంగా ప్రస్తుతం ఆరు క్రష్ సెంటర్లను ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని వివరించారు. ఈ క్రష్ సెంటర్ల ఏర్పాటు కొరకు జిల్లాలోని నాలుగు ఐసిడిఎస్ ప్రాజెక్టుల నుండి సిడిపిఓ ఆధ్వర్యంలో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అందుకు ప్రత్యేక బృందం ఒకటి పర్యవేక్షిస్తుందని తెలిపారు. ఈ సందర్శనలో భాగంగా ఆయన జిల్లాలోని సఖి కేంద్రాన్ని సందర్శించి సఖి కేంద్రం ద్వారా బాధితులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా సఖి కేంద్ర రికార్డులను పరిశీలించి సలహాలు సూచనలు అందజేశారు. జిల్లాలోని జిల్లా బాలల పరిరక్షణ విభాగం చైల్డ్ హెల్ప్ లైన్ మహిళా సాధికారత కేంద్రం సఖి మొదలైన శాఖల సిబ్బంది అందరితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా మహిళలకు పిల్లలకు దివ్యాంగులకు ప్రత్యేక అవసరాలు కలిగిన అందరికీ కూడా అత్యవసర సర్వీసులు ఇతర సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఉందని సిబ్బంది మానవతా దృక్పథంతో ప్రజలకు సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిపిఎస్ స్కీమ్స్ డైరెక్టరేట్ సిడిపిఓ శ్వేత, జిల్లా సంక్షేమ అధికారి కే శిరీష, తాడ్వాయి సిడిపిఓ మల్లీశ్వరి, ఏటూరునాగారం సిడిపిఓ ప్రేమలత, వెంకటాపురం సిడిపిఓ ముత్తమ్మ, జిల్లా బాలల పరిరక్షణ అధికారి జయ ఓంకార్, సఖి సెంటర్ అడ్మిన్ లావణ్యతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థికి అభినందన

- **నైపుణ్యాలతోనే ఉన్నత స్థానాలు**
- **చిత్రలేఖనం పోటీలో కోదాడ బాయ్స్ హై స్కూల్ విద్యార్థి ప్రతిభ**



**కోదాడ, సెప్టెంబర్ 28 (నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలోని బాయ్స్ హై స్కూల్ నందు తొమ్మిదవ తరగతి చదువుతున్న ఎస్ డి. సాదిక్ ప్రపంచ పర్యాటక దినోత్సవం ను పురస్కరించు కొని సూర్యపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో జిల్లా ప్రథమ స్థానం లో నిలిచి కలెక్టర్ చేతుల మీదుగా షీల్డ్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. కాగా ఈరోజు జిల్లా స్థాయిలో తమ పాఠశాల విద్యార్థి ప్రథమ స్థానంలో నిలవడం తమకు ఎంతో సంతోషంగా ఉందని కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్ తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు తమకున్న నైపుణ్యాలతో రాణిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. విద్యార్థి సాధిక్ తో పాటు ప్రథమ స్థానంలో నిలిచేందుకు ప్రోత్సహించిన జిల్లా సైన్స్ అధికారి లాం దేవరాజును అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మార్కండేయ ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# ఘనంగా బూరుగు పెద్ద మల్లయ్య విగ్రహావిష్కరణ



**చింతపల్లి ,సెప్టెంబర్ 28 ( నినాదం న్యూస్) :** మండలంలోని నెలవలపల్లి గ్రామానికి చెందిన బూరుగు పెద్ద మల్లయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఆయన కుమారుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పెద్ద మల్లయ్య విగ్రహాన్ని ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, సిపిఐ జాతీయ నాయకుడు పల్లా వెంకట్ రెడ్డి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదిగిరి రావు లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లయ్య ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. తండ్రి పట్ల గౌరవం, ప్రేమ, అభిమానం కలిగిన కుమారులు ప్రణవ గ్రూప్ చైర్మన్ బూరుగు రవి కుమార్, రాంబాబు లు తండ్రి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, జిల్లా నాయకులు దొంతం సంజీవరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, మాజీ సర్పంచ్ గుండ్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎరుకల వెంకటయ్య గౌడ్, సిపిఐ నాయకులు ఉజ్జిని యుగేంద్రరావు, తదితరులతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో ప్రసవించిన మహిళ

- **పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చిన తల్లి**

**కోదాడ, సెప్టెంబర్ 28 (నినాదం న్యూస్):** కోదాడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులో సూర్యాపేట నుంచి కోదాడకు శనివారం గర్భిణీ స్త్రీ వస్తుండంగా మునగాల మండల పరిధిలోని తాడువాయి స్టేజి వద్దకు రాగానే మహిళ నొప్పులతో బాధపడంతో గమనించిన డ్రైవర్ బస్సు పక్కకు ఆపాడు. దీంతో ప్రయాణికులు మహిళకు డెలివరీ చేశారు. పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది వివరాల్లోకి వెళ్తే కోదాడ మండలం గుడిబండ గ్రామానికి చెందిన మహిళ అలివేలు పురిటి నొప్పులతో బాధపడుతున్నంగా ఆర్టీసీ డ్రైవరు స్పందించి బస్సును పక్కకు ఆపి తోటి మహిళా ప్రయాణికుల సహాయంతో ఆమెకు సహాయం చేశారు. ఆమె పండంటి ఆడబిడ్డకి (మహాలక్ష్మి )కు జన్మనిచ్చింది. వెంటనే సిబ్బంది 108కు కాల్ చేసి ఆమెను సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. తల్లి బిడ్డ యోగ క్షేమంగా గురించి. కోదాడ డిపో మేనేజర్ వారి వివరాలు తెలుసుకున్నారు.



వెంటనే స్పందించిన డిపోకు చెందిన డ్రైవర్ కండక్టర్లను అభినందించారు.

## వివేకానంద హై స్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు



**కాటారం సెప్టెంబర్ 28 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని వివేకానంద హై స్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మలను తీరొక్క పూలతో పేర్చి విద్యార్థినిలు, టీచర్లు ఆట, పాటలతో సందడి చేశారు. బతుకమ్మకు నువ్వుల బెల్లం పొడి, పెసర, మినుప పిండి బియ్యం, మక్కపిండితోపాటు. గోస, బుడిన పండ్లు పెరుగన్నం బతుకమ్మకు నై వేదంగా సమర్పించి భక్తి శ్రద్ధలతో ఊర చెరువులో నిమజ్జనం చేశారు. వివేకానంద హై స్కూల్ కరస్పాండెంట్ వలస వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ పల్లె ప్రజల జీవన సౌందర్యంతో ముడిపడి ఉందన్నారు .ముందస్తు తెలుగింటి ఆడబిడ్డలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మ గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### ఎన్ఎఎస్ ఎస్‌సీఓబీ వార్షిక సమావేశంలో

## పాల్గొన్న టెస్కాబ్ చైర్మన్ మార్నేని




**వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 (నినాదం న్యూస్) :** గోవా రాష్ట్రంలోని పనాజీ సిటీ లో జరిగిన నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్స్ లిమిటెడ్ వార్షిక సర్వ సభ్య సమావేశానికి కర్ణాటక, గోవా రాష్ట్రాల కో- ఆపరేటివ్ మంత్రి రాజన్న, సుభాష్ శిరోద్కర్ తో కలిసి సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎ ఎస్ ఎఫ్ సి ఓ బి ఎండీ సుబ్రమణ్యం,చైర్మన్ కొండూరు రవీందర్ రావు, బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మీసేవ సర్వీసులో సాంకేతిక సమస్యలను నివృత్తి చేశాం

- అన్ని రకాల మీసేవ సర్వీసులకి అప్లికేషన్ చేసుకోవచ్చు
- ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** మీసేవ సర్వీసుల్లో సాంకేతిక సమస్యలను నివృత్తి చేసినట్లు ఈ డిస్ట్రిక్ మేనేజర్ దేవేందర్ తెలిపారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని మీసేవ కేంద్రాలను ఆయన పరిశీలించి సాంకేతిక సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రస్తుతం సెప్టెంబర్ 15 నుండి కులం, ఆదాయం, నివాసం, జనన, మరణ, ఎన్‌పీడీసీఎల్ ఇతర అన్ని రకాల సర్వీసులు ఎలాంటి సాంకేతిక సమస్యలు లేకుండా ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని, ఎస్‌డీసీ సర్వర్ సమస్య పరిష్కారం చేయడం జరిగిందన్నారు. మీసేవ నిర్వాహకులు ఈఎస్డీ నిర్ణయించిన రుసుం కంటే అధికంగా తీసుకోవద్దని ఆయన హెచ్చరించారు. సిటిజన్ చార్టర్, మీసేవ లోగో, పవర్ బ్యాక్అప్, ఇంటర్నెట్, ధరణి ఫ్లెక్సీ స్, పరిష్కారం కాల్ సెంటర్ 1100,ఈడీఎం, డీఎం, తహసిల్దార్ కాంటాక్ట్ నెంబర్స్ తప్పనిసరిగా మీసేవ కేంద్రాలలో పొందుపరచవలెనని తెలిపారు.అన్ని రకాల మీసేవ సర్వీస్‌లను మీసేవ సెంటర్లలో అప్లికేషన్ చేసుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మీసేవ డిఎం విజయ్, మీసేవ నిర్వాహకులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- దసరా సెలవులు టార్గెట్ ఫ్రీ ఆఫర్లు అని వాట్సాప్ మెసేజ్‌లు పంపుతారు



**పినపాక (సెప్టెంబర్ 28) నినాదం న్యూస్ ) :** అక్టోబర్ 2న గాంధీ జయంతి, దసరా నవ రాత్రుల పండుగ ఉండడంతో దానిని టార్గెట్ గా చేసుకొని కొందరు సైబర్ నేరగాళ్లు దసరా శుభా కాంక్షలు, గాంధీ జయంతి శుభాకాంక్షలు అంటూ మెసేజులు పంపించి మీ ఫోన్ పే. గూగుల్ పే లో రివార్డు వచ్చింది అంటూ లింకులు పంపుతారు. ఆ లింకులు క్లిక్ చేస్తే మన బ్యాంకు ఖాతా లో నుంచి డబ్బులు మాయం చేస్తారు. అని పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం, ఎస్సై రాజ్ కుమార్ ఆదేశాలతో హెడ్ కానిస్టేబుల్ మాల్సూర్ శనివారం నాడు క్రాస్ రోడ్ లో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కొత్త నెంబర్ల నుంచి అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి మీ మొబైల్ కి వచ్చే ఓటీపీలు అడిగితే ఎవరికీ చెప్పొద్దని హెచ్చరించారు. ముఖ్యంగా ఫేక్ లోన్ యాప్ ద్వారా, వామ హస్తం సామాజిక మాధ్యమాల్లో లింకులు పంపి ఇన్వెస్ట్మెంట్ చేయాలని నమ్మించడం, ఆన్లైన్లో జాబ్స్ ద్వారా వర్క్ ఫ్రం హెూం అంటూ, ఎక్కువ డబ్బులు సంపాదించొచ్చు అంటూ వివిధ రకాలుగా మోసగించడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. కావున జాగ్రత్తగా ఉండి మీ చుట్టుపక్కల వారిని కూడా జాగ్రత్తపరచాలని సూచించారు. అత్యాశకు వెళ్లి మోసపోవద్దని, సైబర్ నేరగాళ్ల మాయలో అధికంగా చదువుకున్న వాళ్లే పడుతున్నారని ఆయన తెలిపారు. అపరిచితమైన కాల్స్ నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని సూచించారు.

# రాజీ మార్గమే.. రాజా మార్గం

- కేసుల్లో ఇరికి కోర్టు, పోలీస్ స్టేషన్‌ల చుట్టూ తిరుగు వద్దు
- భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణ బాబు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. జాతీయ లోక్ అదాలత్ లో పెద్దఎత్తున కేసులు పరిష్కారం అయ్యాయి ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు ప్రసంగించారు. ద్వేష భావాలను తగ్గించుకొని కేసుల్లో రాజీ మార్గాన్ని అలవాటు చేసుకోవాలని అన్నారు. రాజి మార్గమే రాజా మార్గం అని, దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పోలిసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని జడ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రా రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి అఖిల, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, ఓఎస్డీ బోనాల కిషన్, డీఎస్పీ సంపత్ రావు, బెంచ్ మెంబర్లు లతీఫ్, రజినీకాంత్, సంగేమ్ రవీందర్ మరియు సుధారాణి, పోలీస్ అధికారులు, న్యాయవాదులు, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రణం కంటే రాజీయే ముఖ్యం

- ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి



**ఇల్లందు,సెప్టెంబర్28(నినాదం న్యూస్):** రణం కంటే రాజియే ముఖ్యమని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు.శనివారం స్థానిక కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఇల్లందు మండల న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశమని,కక్షిదారులు క్షణికావేశంలో పెట్టుకున్న పోలీస్ కేసులు రాజిపడదగిన,మనోవర్తి, గృహింస,చెక్ బౌన్స్,ప్రామిసరీ నోటు కేసులు ఇట్టి కేసులలో ఇరువర్గాలు కోర్టుకు వచ్చి రాజి కుదుర్చుకున్నట్లైతే ఇరురవర్గాలు గెలిచినట్లే అవుతుందన్నారు. తద్వారా ఎంతో విలువైన కాలాన్ని,డబ్బును ఆదా చేసుకోవచ్చని, ఒకసారి లోక్ అదాలత్ లో రాజీ పడినట్లయితే పైకోర్టుకు వెళ్లి అప్పిల్ అవకాశం ఉండదన్నారు.ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్య రవికుమార్,నాయక్,ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు,సంయుక్త కార్యదర్శి కీర్తి కార్తిక్,సీనియర్, జూనియర్ న్యాయవాదులు,పోలీస్,కోర్టు,బ్యాంకు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## 23 ఏళ్లకే ఉరికాంబాన్ని ముద్దాడిన యువ కిశోరాలు

- భగత్‌సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు
- భగత్‌సింగ్ జయంతి వేడుకలు నిర్వహించిన బీజేపీ నాయకులు



**చేవెళ్ల సెప్టెంబర్ 28 (నినాదం న్యూస్ ):** దేశ స్వాతంత్రం కొరకు బ్రిటిష్ పై తిరుగుబాటు చేసి 23 ఏళ్ల వయసులోనే ఊరికియ్యను ముద్దాడిన విప్లవ వీరుడు, యువకిషోరాలు, భగత్ సింగ్, సుబ్దేవ్ రాజు గురు అసువులు బాసిన వారి పేర్లు వింటే ప్రతి భారతీయుడి ఒంట్లో రక్తం మరిగిపోతుందని యువ నాయకుడు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అతెల్లి అనంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం చేవెళ్ల కేంద్రంలో భగత్ సింగ్ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా విప్లవ జోహార్లు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షాహిద్ భగత్ సింగ్ పేరు వింటేనే ప్రతి భారతీయుడు గుండె మరిగిపోతుందని, రోమాలు నిక్కబరుచుకుంటాయని 23 ఏళ్ల వయసులోనే భారత స్వాతంత్రం కోసం తన సహచరులైన సుఖ్ దేవ్, రాజ్ గురు, లతో కలిసి, బ్రిటిష్ నిరంకుశ ప్రభుత్వం ఈ ముగ్గురిని వరుసబెట్టి నిర్దాక్షిణ్యంగా వెల్కంబాన్నికించారు. ఈ ముగ్గురు నవ్వుతూ ఇన్ క్విలాబ్ జిందాబాద్ అంటూ ఉరికంబాన్ని ముద్దాడి అసువులు బాశారు. భరతమాత దాస్య శృంఖలాల విముక్తికై ఉరికంబమెక్కి ప్రజల్లో స్వాతంత్ర కాంక్ష రగిలించిన చైతన్య దీపిక షహీద్ భగత్, సుఖ్ దేవ్, రాజ్ గురు, జీవిత లక్ష్యాల కోసం, వారి ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, వారి ఆశయ సాధన కోసం పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.